క్లుప్తంగా

వృద్ధాశ్రమ నిర్వాహకులకు సన్మానం

మణుగూరురూరల్: అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మణుగూరు మండలంలోని అమ్మానాన్న వృద్ధాలయం నిర్వాహకులు భూక్యా ప్రసాద్–తార దంపతులను అడిషల్ కలెక్టర్ రాంబాబు చేతుల మీదుగా ఆదివారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధికారులు, వయోవృద్ధుల అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భారీగా నిలిచిన వాహనాలు

అశ్వారావుపేటరూరల్: ట్రాఫిక్ అంతరాయంతో ఆదివారం రాత్రి అశ్వారావుపేటలో పెద్ద ఎత్తున వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఖమ్మం జిల్లా వీఎం బంజరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కారణంగా స్థానికంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. ఆపై ఈ వాహనాలన్నీ ఒక్కసారిగా తరలిరాగా అశ్వారావుపేటలోని ఖమ్మం మార్గంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి స్థానిక రింగ్ రోడ్ సెంటర్, సరిహద్దు చెక్ పోస్టు వరకు అధిక సంఖ్యలో లారీలు, బస్సులు, వ్యాన్లు బారులు తీరాయి. సాయంత్రం 6గంటల నుంచి దాదాపు గంట పాటు వాహనాలు నిలిచిపోగా, స్థానికులు, వాహనదారులు, ప్రయాణికులు అవస్థలు పడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్సై పి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది సహకారంతో ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నిక

భద్రాచలంటౌన్: జిల్లా ఫొటో అండ్ వీడియోగ్రాఫర్ అసోసియేషన్ ఎన్నికలు పట్టణంలోని రాఘవ నిలయం(రెడ్డిల సత్రం)లో ఆదివారం జరిగింది. అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె.హుసేన్ అధ్వర్యాన జరిగిన ఈ ఎన్నికలో జిల్లా అధ్యక్షుడిగా కీసర సుధాకర్ రెడ్డి, కార్యదర్శిగా రామకృష్ణ, కోశాధికారిగా అనిల్ ఎన్నికై న్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు లింగమూర్తి, వేముల నరసింహారావు, షరీఫ్, సారయ్య, దయాకర్, శామ్, సత్యం, నీరం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి

తెలంగాణ రాష్ట్రంలో ఫొటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కె.హుసేన్ అన్నారు. భద్రాచలం పట్టణంలోని రాఘవ నిలయంలో ఆదివారం.. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి 8 వరకు హైదరాబాద్‌లో జరిగే ఫొటోగ్రఫీ ఎక్స్‌పోకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో కీసర సుధాకర్ రెడ్డి, పుట్టా శ్రీరామ్‌మూర్తి, పంపన రమేష్, రామకృష్ణ, పూదోట విజయ్‌కుమార్, పవన్, శీలం రాజు, శ్రీను పాల్గొన్నారు.

యూనిఫాం పంపిణీ

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పని చేసి పదవి విరమణ చేసిన అయితంరాజు యాదగిరి ఆదివారం సీటైప్ సంతోష్‌నగర్‌లోని బాలవెలుగు ప్రత్యేక పాఠశాల విద్యార్థులకు రూ.52వేల విలువ చేసే యూనిఫాంను సింగరేణి ఏరియా ఆస్పత్రి వైద్యుడు శేషగిరిరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషగిరిరావు మాట్లాడుతూ.. అయితంరాజు యాదగిరి కుటుంబ సభ్యులను ప్రశంసించారు. అనంతరం యాదగిరి దంపతులను పాఠశాల నిర్వాహకులు, కుటుంబ సభ్యులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో యాదగిరి కుటుంబ సభ్యులు సాయిబాబు, సతీష్ చంద్ర, పావని, కొత్తగుండ్ల రాములు, రామకళ, సింగరేణి సేవా సమితి సభ్యులు నాసర్‌పాషా, మంగీలాల్, సహోద్యోగులు నారాయణ, పాఠశాల నిర్వాహకులు జగన్మోహన్‌రెడ్డి, సుహాసిని, దేవి,లలిత, రాధా తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

దుమ్ముగూడెం: పిడుగు పడి మృతి చెందిన వైట్‌నాగరం వాసి పాయం పుల్లయ్య కుటుంబానికి రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సీపీఎం నియోజకవర్గ కోకన్వీనర్ కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వైట్ నాగారం వెళ్లి పుల్లయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధిత కుటుంబానికి ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి గృహలక్ష్మి ఇల్లు మంజూరు చేయాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు, మర్మం చంద్రయ్య ,తూరుబాక ఉప సర్పంచ్ బొల్లి సత్యనారాయణ, పాయం వెంకటరత్నం, బిల్లా ముత్యాలరావు ,నిమ్మల మధు, కాకా కామయ్య, వేలుపుల చలమయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

5న 'చలో హైదరాబాద్'

ములకలపల్లి: గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈనెల 5వ తేదీన జరుపతలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జీపీ వర్కర్స్ జేఏసీ నాయకులు గంటా శ్రీనివాసరావు, చిక్కుల శ్రీనివాసరావు, చిటికె రామకృష్ణ, గద్దల మహేశ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని జగన్నాథపురంలో ఆదివారం నిర్వహించిన సంఘ సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా 'స్వచ్ఛత'కు పట్టం

కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఒక రోజు ఒక గంటపాటు శ్రమదానం కోసం 'స్వచ్ఛతా హీ సేవ'ను తీసుకురాగా.. ఈ మేరకు ఆదివారం ఉదయం 10 నుంచి 11 గంటలపాటు కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయి. ఇందులో భాగంగా ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు స్వచ్ఛందంగా చెత్తాచెదారాన్ని తొలగించారు. ఆయా కార్యాలయాలు, గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రం చేశారు. ర్యాలీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ఆరోగ్య జీవనం కోసం ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ మొక్కలు నాటాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, జడ్జీలు, న్యాయవాదులు, అధికారులు, జవాన్లు, పోలీసులు, నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


మణుగూరురూరల్: చెత్తాచెదారాన్ని శుభ్రం చేస్తున్న మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు


భద్రాచలంఅర్బన్: పరిశుభ్రత చర్యలు చేపడుతున్న సీఆర్పీఎఫ్ జవాన్లు, పోలీసులు


అశ్వారావుపేటరూరల్: స్వచ్ఛతా హీ సేవాపై అవగాహన ర్యాలీ


అశ్వారావుపేటరూరల్: పిచ్చిమొక్కలు, చెత్తను తొలగిస్తున్న ప్రజాప్రతినిధులు


దుమ్ముగూడెం: శ్రమదానం నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ జవాన్లు


అన్నపురెడ్డిపల్లి: శ్రమదానం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



చర్లరూరల్: ఆస్పత్రి పరిసరాలను శుభ్రం చేస్తున్న 81 బెటాలియన్, సిబ్బంది


అశ్వారావుపేటరూరల్: వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో..


చంద్రుగొండ: తిప్పనపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు


అశ్వాపురం: ర్యాలీలో సర్పంచ్ శారద, కార్యదర్శి, వైస్ ఎంపీపీ, స్థానికులు..

మౌలిక వసతులకు పెద్దపీట

బూర్గంపాడు: గ్రామాలు, పట్టణాల్లో మౌలికవసతుల కల్పనకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. సారపాక, తాళ్లగొమ్మూరు, కోయగూడెం గ్రామపంచాయతీల్లో రూ.2.07 కోట్ల ఎస్‌డీఎఫ్ నిధులతో నిర్మించిన 47 సీసీ రోడ్లను ఆదివారం ఆయన ప్రారంభించారు. మోటార్‌సైకిల్‌పై ఈ మూడు గ్రామపంచాయతీల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, బ్రిడ్జిలు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టి మౌలికవసతులను మెరుగుపరిచామన్నారు. ఈ సందర్భంగా సారపాక, నకిరిపేట గ్రామాలకు చెందిన 200 కుటుంబాలు బీఆర్‌ఎస్‌లో చేరాయి. వారికి విప్ కాంతారావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, సర్పంచ్‌లు తుపాకుల రామలక్ష్మి, కొయ్యల పుల్లారావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, కామిరెడ్డి రామకొండారెడ్డి, కొనకంచి శ్రీనివాస్, బాలి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.


పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

ఐటీసీ ఆధ్వర్యంలో..

కోయగూడెంలో ఐటీసీ ఎంఎస్‌కే ఆధ్వర్యంలో రూ.17లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని ఆదివారం విప్ రేగా ప్రారంభించారు. సారపాక గ్రామపంచాయతీలో రూ.49లక్షల ఐటీసీ సీఎస్ఆర్ నిధులతో చేపట్టనున్న తాగునీటి సరఫరా పైప్‌లైన్ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఐటీసీ ఎంఎస్‌కే ఆధ్వర్యంలో చేపట్టిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొని శ్రమదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఐటీసీ ఉన్నతాధికారులు శ్యామ్‌కిరణ్, చెంగలరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత, సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, కొనకంచి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే లక్ష్యం

అశ్వాపురం: వచ్చే ఎన్నికల్లో పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సైనికుల్లా పని చేయాలని డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను, హైదరాబాద్, వరంగల్, చేవెళ్ల, ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌లను పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి పార్టీ గెలుపుకు పాటుపడాలన్నారు. సమావేశంలో నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీలు కమటం నరేష్, బేతం రామకృష్ణ, సర్పంచ్‌లు కాకా అశోక్, బట్టా సత్యనారాయణ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌కె.ఖదీర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


అశ్వాపురం: సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య

కాంగ్రెస్‌తో అన్ని వర్గాలకూ మేలు

అశ్వారావుపేటరూరల్: త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఆ పార్టీ ములకలపల్లి జెడ్పీటీసీ, టీపీసీసీ సభ్యురాలు సున్నం నాగమణి అన్నారు. మండలంలోని గుమ్మడవల్లి, కొత్తూరు, చిచ్చాడిగుంపు, పెదవాగు ప్రాజెక్టు, బచ్చువారిగూడెం, వాగొడ్డుగూడెం, నేమలిపేట, పెంచికలపాడు, గాండ్లగూడెం గ్రామాల్లో ఆమె ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ కార్డులపై గడపగడపకు వెళ్లి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమాల్లో సర్పంచ్ దాసరి నాగేంద్రరావు, మాజీ సర్పంచ్‌లు మడకం మంగరాజు, చిచ్చాడి వెంకమ్మ, ఉప సర్పంచ్ నూప రమేష్, నాయకులు ఎస్‌కె.బాబా, ముష్టిన శిరీష, బి.శోభన్, ఆకిరిపల్లి రాంబాబు పాల్గొన్నారు.

స్పందించకుంటే సమ్మె..

దమ్మపేట: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరించకుంటే సమ్మెకు సిద్ధంగా ఉన్నామని ఏఐటీయూసీ నాయకుడు యార్లగడ్డ భాస్కరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఆదివారం మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికుల మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, సమ్మెను విరమింపజేసిన ప్రభుత్వం.. నేడు హామీలను పూర్తిగా విస్మరించిందని వాపోయారు. ఈ నెల 6వ తేదీ లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే సమ్మెబాట పడుతామని అన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు బెజవాడ రాము, శివకృష్ణ, పెంకి ప్రభాకర్, గొర్రెపాటి బసవయ్య, పెరుమాళ్ల రాంబాబు, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ సమావేశం


మాట్లాడుతున్న ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్

భద్రాచలంఅర్బన్: జిల్లా ఆర్యవైశ్య మహాసభ తృతీయ కార్యవర్గ సమావేశం స్థానిక చిన జీయర్ మఠంలో ఆదివారం జరిగింది. ముందుగా ఆర్యవైశ్య కార్పొరేషన్ సాధనకు హైదరాబాద్ వెళ్లిన వారిని అభినందిస్తు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు ఆమరవాది లక్ష్మీ నారాయణకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. త్వరలో మండల, పట్టణ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర మహాసభ, జిల్లా ఆర్య వైశ్య మహాసభకు వ్యతిరేకంగా పనిచేసిన వారిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టాలని సభ్యులందరీ ఆమోదంతో తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, జిల్లా కోశాధికారి చింతల వినోద్ కుమార్, జిల్లా తక్షణ మాజీ అధ్యక్షులు శీమకుర్తి వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బండారు కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చారుగుళ్ల వెంకట నాగభూషణం, గౌరవ సలహాదారులు డాక్టర్ ఎస్ఎల్ కాంతారావు, ములకలపల్లి వైస్ ఎంపీపీ కొదుమూరి పుల్లారావు, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు చెంచు వెంకట సుబ్బారావు, జిల్లా మహిళా విభాగ్ అధ్యక్షురాలు, కోశాధికారి పెండ్యాల రోజా లక్ష్మి, చారుగుళ్ల పుష్ప, భద్రాచలం నియోజకవర్గం చైర్మన్ ఉడతా నగేష్, కోచైర్మన్ సముద్రాల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డదారికి అడ్డుకట్ట పడేనా..?

ములకలపల్లి: మండలపరిధిలో యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న ములకలపల్లి మండలం మీదుగా దొడ్డిదారిన అక్రమార్కులు మాఫియా కొనసాగిస్తున్నారు. ప్రతీనిత్యం పదుల సంఖ్యలో లారీల్లో ఇసుకను గమ్యానికి తరలిస్తున్నారు.

సరిహద్దు దాటుతూ ..

ములకలపల్లి సరిహద్దుగా ఉన్న ఆంధ్రాలోని మండలాల్లో అధికారిక ఇసుక రీచ్‌లు ఉన్నట్లు చూపుతూ ఈ దందా కొనసాగిస్తున్నారు. బూర్గంపాడు, పాల్వంచ మీదుగా లారీలు వెళితే, మార్గమధ్యలోని చెక్‌పోస్టులో జీరో ట్రిప్పులు (ఎటువంటి అనుమతి పత్రాలూ లేకుండా తరలింపు), ఓవర్‌లోడు తేటతెల్లమయ్యే ప్రమాదముంది. దీంతో అక్రమార్కులు ములకలపల్లి మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. తిమ్మంపేట, పొగళ్లపల్లి, కంపగూడెం క్రాస్‌రోడ్, ములకలపల్లి మీదుగా పాల్వంచ అటు నుంచి హైదరాబాద్‌కు లారీల్లో ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం. దీనికి కొందరు అధికారులు. స్థానికులు కూడా చేయూతనిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

స్థానికులు చొరువతో బట్టబయలు..

ఓవర్‌లోడుతో వస్తున్న లారీల వల్ల తమ గ్రామాల్లో రోడ్లు దెబ్బతింటున్నాయని పొగళ్లపల్లి గ్రామస్తులు ఈ మధ్య వాహనాలను అడ్డుకోవడంతో దందా అంశం తెరపైకి వచ్చింది. ఆ దారి గుండా రాత్రివేళల్లో వస్తున్న లారీను ఆడ్డుకున్న స్థానికులు, పోలీసులకు సమాచారం అందించారు. దాదాపు 20 రోజులుగా అక్రమార్కులు మాఫియాకు తెగబడ్డా, సంబంధితశాఖ అధకారులెవరూ దృష్టి సారించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. విషయం వెలుగులోకి వచ్చిన క్రమంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను పోలీసులు సీజ్ చేయడం అడ్డదారిన సాగుతున్న దందాకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచింది. ఇకనైనా అధికారులు అడ్డదారికి పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.



స్థానికులు అడ్డుకున్న ఓ ఇసుక లారీ (ఫైల్)

క్లబ్ సేవలు అభినందనీయం


దమ్మపేట: కంటి పరీక్ష కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట: కంటి ఆస్పత్రి ద్వారా పేదలకు ఉచిత కంటి ఆపరేషన్‌లు చేయిస్తున్న లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో లయన్స్ క్లబ్, వైరా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి పరీక్షా కేంద్రాన్ని ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడారు. ఈ పరీక్ష కేంద్రంలో ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహిస్తారని, ఈ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం వైద్యులు ఎమ్మెల్యేకు కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు దారా యుగంధర్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు శివప్రసాద్, దారా క్రుష్ణారావు, శ్యాంబాబు, లగడపాటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజసేవే లక్ష్యం

ములకలపల్లి: సమాజ సేవే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆవిర్భవించిందని లయన్స్ క్లబ్ పాల్వంచ, కిన్నెరసాని డిస్ట్రిక్ గవర్నర్ శివప్రసాద్ అన్నారు. ఆదివారం ఆయన ములకలపల్లికి వచ్చిన సందర్భంగా దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతం స్థానిక మంగపేట పీహెచ్‌సీ ఆవరణలో ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడారు. క్లబ్‌లో సభ్యులుగా చేరిన ఆర్‌ఎంపీ కొమ్ము నాగరాజుకు ఇంటర్నేషనల్ పిన్ ప్రజెంటేషన్ చేశారు. క్లబ్ అధ్యక్షుడు రాయల కేథారేశ్వరరావు, డిస్ట్రిక్ క్యాబినెట్ సెక్రటరీ సాతులూరి సత్యనారాయణ, జాయింట్ ట్రెజరర్ ఎం.రాజేశ్వరరావు, జీటీఎం కో–ఆర్డినేటర్ పితాని సత్యనారాయణ, మండల సెక్రటరీ రేపాక ప్రసాదరావు, సభ్యులు కొమ్మ నాగరాజు, గ్రామపెద్దలు పువ్వాల మంగపతి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

భద్రాచలం: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ తెల్లం వెంకట్రావ్ ఆదివారం భద్రాచలంలో అందజేశారు. అశోక్ నగర్ కాలనీకు చెందిన అన్నం చక్రధర్ రావుకు ఇటీవల చికిత్స జరిగింది. దీనికి సంబంధించి మండల అధ్యక్షుడు అరికెల తిరుపతిరావు మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత దృష్టికి తీసుకెళ్లడంతో రూ. 31 వేలను సీఎం రిలీఫ్ ఫండ్ తరుపున విడుదల చేయించారు. ఆ చెక్కును వెంకట్రావ్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఎండి.నవాబ్, మలెల్ల లోకేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్వేషాలపై పోరాడుదాం

ములకలపల్లి: కులమత విద్వేషాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లాకమిటీ సభ్యుడు కల్లూరి కిషోర్ పిలుపునిచ్చారు. సత్యశోధక్ సమాజ్ సంస్థ 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా పార్టీ మండలకమిటీ ఆధ్వర్యంలో మూకమామిడిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి సంయుక్త మండలాల కార్యదర్శి కొర్సా రామకృష్ణ, మండలకమిటీ సభ్యులు ఛాత్రబోయిన వెంకటేశ్వర్లు, కీసరి గోపాలరావు, కోంద్రు శ్రీను, మడకం రాజులు, గడ్డం వరప్రసాద్, తానం సత్యనారాయణ పాల్గొన్నారు.

వృద్ధ ఓటర్లకు సన్మానం

దుమ్ముగూడెం: జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లను బూత్ లెవెల్ అధికారులు ఆదివారం ఘనంగా సన్మానించారని తహసీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు.

తరుణ్ మిత్ర నియామకం

భద్రాచలంటౌన్: జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా తురుణ్ మిత్రను నియమిస్తున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షుడు పొదెం వీరయ్య ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆదివారం ఓ ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా తరుణ్ మిత్ర మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు.

హైదరాబాద్‌కు వైశ్యులు

చంద్రుగొండ: మండలంలోని ఆర్యవైశ్య సంఘాల నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించతలపెట్టిన వైశ్యగర్జనకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా చంద్రుగొండలోని ప్రధాన సెంటర్‌లో ర్యాలీ నిర్వహించారు. నాయకులు శేషగిరిరావు, పవన్‌బాబు, వెంకటేశ్వర్లు, రమేష్, కిరణ్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

చర్లరూరల్: మండలంలోని కుదునూరు, ఆర్.కొత్తగూడెం గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కొందరు ముఖ్యనాయకులు ఆదివారం బీఆర్‌ఎస్ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు.

ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

చర్ల: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలు ఆదివారం పోలీసులు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. చర్లలో ఆదివారం జరిగిన వారపు సంతకు సరిహద్దు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్, సుకుమా, దంతెవాడ జిల్లాల్లోని వివిద ప్రాంతాల నుంచి ఆదివాసీలు తరలివస్తుండగా వారి మాటున మావోయిస్టులు, మిలీషియా సభ్యులు, కొరియర్లు, సానుభూతిపరులు రావచ్చునన్న అనుమానంతో పోలీసులు ఈ తనిఖీలను నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా చర్లకు వచ్చే ప్రధాన రహదారులైన లెనిన్‌కాలనీ, లక్ష్మీకాలనీ, పెట్రోల్‌బంక్, తాలిపేరు ప్రాజెక్టు, ఆర్ కొత్తగూడెం , కలివేరు క్రాస్ రోడ్‌లలో మోహరించిన పోలీసులు వచ్చి పోయే ఆదివాసీలను నిశితంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అనుమానితులుగా భావిస్తూ పలువురు ఆదివాసీలను అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించి విడిచిపెట్టారు. సీఐ రాజగోపాల్ నేతృత్వంలో ఎస్సైలు పీవీఆర్ సూరి, నర్సిరెడ్డి, వెంకటప్పయ్యలు తనిఖీలను నిర్వహించారు.

కార్మికుల నిరసనల వెల్లువ

అంగన్‌వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులు తమ డిమాండ్లను నెరవేర్చాలని చేస్తున్న సమ్మెలు కొనసాగుతున్నాయి. ఆదివారం ఆయా సమ్మె శిబిరాల వద్ద కార్మికులు తమ నిరసనలు తెలిపారు. నినాదాలు చేస్తూ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. వెంటనే స్పందించి వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు రాకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో పలువురు సీఐటీయూ, ఏఐటీయూసీ, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


మణుగూరురూరల్: నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు


చంద్రుగొండ: కళ్లకు గంతలు కట్టుకుని దీక్షలు చేస్తున్న ఆశావర్కర్లు


ములకలపల్లి: మాట్లాడుతున్న ముదిగొండ రాంబాబు